




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 28 జూన్ 2025 - పేజీలు 8








## శాంతి భద్రతలు ఉంటేనే
# పెట్టుబడులు, అభివృద్ధి

- ఏఐ సాయంతో జీరో క్రైమ్ రేట్
- వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే
- ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి.. వేగవంతమైన దర్యాప్తునకు

మిగతా 3వ పేజీలో











# రజిని ఇంట పతకాల పంట

**క్రీడారంగం లో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసి పల్నాడు జిల్లా కీర్తిని దశదిశలా వ్యాప్తి చేసిన ఘనత రజినీకి దక్కుతుంది. దీంతో తన మెట్టినిల్లు బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి వెలుగులు తెచ్చింది. దీంతో తమ గ్రామ కీర్తిని పెంచిన రజని ఔన్నత్యాన్ని గ్రామస్తులు కొనియాడుతున్నారు. గర్వంతో ఉప్పొంగిపోతున్నారు. పల్లెటూరులో పుట్టిన ఆమె దేశంలోనే క్రీడా వజ్రంగా మెరుపులు మెరిపించడం పట్ల జిల్లాలోని క్రీడాకారులు కూడా. ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 36 సంవత్సరాల తర్వాత ఆమె ఒలింపిక్స్ ఎంపిక కావడం విశేషం. దీంతో ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెను స్పోర్ట్స్ అథారిటీ బోర్డులో మెంబర్ గా నియమించింది. దీంతో ఒక గ్రామీణ క్రీడా ఆణిముత్యం ప్రతిభను గుర్తించి పట్టం కట్టింది. రజని భారత మహిళా జాతీయ ఫీల్డ్ హాకీ జట్టుకు గోల్డ్ కీపర్ గా ప్రాతినిధ్యం వహించింది. తిరుపతికి సమీపంలోని ఎర్ర వారి పాలెం లో 1990లో జన్మించిన ఆమె ప్రాథమిక పాఠశాల దశ నుంచే హాకీ క్రీడలో విశేష ప్రతిభను కనబరిచి అంచెలంచెలుగా ఎదుగుతూ భారత దేశ కీర్తి పలు బహుమతులతో చాటి చెప్పింది.. 2018 లో జరిగిన ఆసియా క్రీడల్లో ఆమె రజిత పథకాన్ని సాధించారు.. ఇప్పుడు ఆమెకు దక్కిన అరుదైన పురస్కారానికి అటు పుట్టినిల్లు, మెట్టినిల్లులో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయి...**

- బొల్లాపల్లి, మేజర్ న్యూస్

వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన రజిని క్రీడారంగంలో విశేష ప్రతిభను కనబరుస్తూ గ్రామ కీర్తి ప్రతిష్టలు పెంచింది. ఆమె మెట్టినిల్లు వెల్లటూరు కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తమవుతోంది. రజిని మన భారతదేశం తరపున అనేక దేశాల్లో నిర్వహించిన క్రీడల్లో పాల్గొని అనేక పతకాలు సాధించి దేశ కీర్తి ప్రతిష్టను ఇనుమడింపజేశారు. అనేక దేశాల్లో

మిగతా 3వ పేజీలో

- గల్లీ నుంచి ఢిల్లీ దాకా దక్కిన కీర్తి
- స్పోర్ట్స్ అథారిటీ బోర్డు మెంబర్ గా నియామకం
- గ్రామంలో ఉప్పొంగిన ఆనందం
- గ్రామీణ ప్రాంతాల్లో మెరిసిన క్రీడా ఆణిముత్యం



## శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథానికి స్వాగతం



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి ప్రేమవాహిని రథానికి స్వాగతం పలుకుతున్న పెదనందిపాడు భక్త భజన సమాజాల వారు. పెదనందిపాడులో భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమప్రవాహినిరథంకు ఘన స్వాగతం. పెదనందిపాడు జూన్ 27. శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా భారతదేశంలో నీ అన్ని రాష్ట్రాలలో ఆరు శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవహినీ రథాలు తో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెదనందిపాడు పోలేరమ్మ తల్లి గుడి వద్దకు చేరుకున్న శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథానికి పెదనందిపాడు శ్రీ సత్య సాయి భజన మండలి అధ్యక్షులు బిఎస్ఆర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు భజనల సమాజాల వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బొగ్గవరపు రవీంద్రబాబు మాట్లాడుతూ. మన రాష్ట్రంలో తిరుగుతున్న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం బుధవారం గుంటూరు జిల్లా లో ప్రవేశించిందని ఈరోజు ఉదయం పెదనందిపాడు మండలంలోని జరుగుల వారి పాలెం నుండి ప్రచారం ప్రారంభమై ఉప్పలపాడు. అన్నవరం, పాలపర్రు. పెదనందిపాడు, కొప్పర్రు, పెద్ద గొట్టిపాడు, గనకపూడి, పత్తిపాడు, పాత మల్లయ్య పాలెం మీదగా పొన్నూరు నిడుబ్రోలు వెళ్లి ఈ రాత్రికి బాపట్ల జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. నవంబర్ 23 శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాల నాటికి ఈ ప్రచార రథాలన్నీ పుట్టపర్తి చేరుకుంటాయన్నారు. శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథానికి స్వాగతం పలికిన వారిలో. మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ. సాయి మందిర్ నిర్వహణ కమిటీ కార్యదర్శి అరవపల్లి రామ సుబ్బారావు. బండారు రాంబాబు. రాజు. బాబు.శ్రీ సత్య సాయి భజన సమాజం సభ్యులు ధనలక్ష్మి. పద్మ .రాజ్యలక్ష్మి .నాగలక్ష్మి. చంద్రిక. సీతామహాలక్ష్మి. కళావతి. తదితరులు భజన సమాజముల వారు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు..!

### కూటమి సర్కారు నిర్ణయం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో ఆటో డ్రైవర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు వాహన మిత్ర పేరుతో ఆటో డ్రైవర్లకు ఏడాదికి 10 వేల చొప్పున సాయం అందించే వారు. జగన్ నవరత్నాల హామీ అమలులో భాగంగా ఇలా ఇచ్చే 10 వేల రూపాయలతో వారు ఆటోలకు చిన్న చిన్న రిపేర్లు, ఇన్సూరెన్స్ తీసుకోవడం వంటివి చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి ఈ సాయం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు సభలో సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించిన చంద్రబాబు.. అదే సమయంలో ఆటో డ్రైవర్లను కూడా ఆదుకుంటామని వెల్లడించారు. దీంతో ఆటో డ్రైవర్లకు ఊరట కలగబోతోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయనున్న నేపథ్యంలో తమకు ఇబ్బందులు ఉంటాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. దీంతో వారికి కూడా అదే రోజు సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి ఇప్పటివరకూ ఆటో డ్రైవర్లకు సాయంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ చంద్రబాబు ఉన్నట్లుండి ఇలా ఆటో డ్రైవర్లకు సాయంపై చేసిన ప్రకటనపై చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి 10 వేల రూపాయలు సాయంగా ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు చంద్రబాబు కూడా దానికి పేరు మార్చి అదే మొత్తం ఇస్తారా లేక అంతకన్నా ఎక్కువే ఇస్తారా అన్నది చూడాల్సి ఉంది. అప్పట్లో అందిన 10 వేలు ఇచ్చినా చాలని ఆటో డ్రైవర్లు చెప్తున్నారు.

# అంగన్‌వాడీలు మరింత బలోపేతం

- చిన్నారులు బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి
- ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక పొత్తూరువారితోట 3వ లైన్ గవర్నమెంట్ ఉర్దూ అంగన్వాడీ స్కూల్ (బావుడి స్కూల్ )లో ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్వాడీలను సీఎం చంద్రబాబు నాయుడు పటిష్టంగా మారుస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11400 అంగన్వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.16.70 లక్షల ఖర్చుతో ఇండక్షన్ స్టవ్ లు అందించామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు బాలామృతం, అమృతహస్తం, గోరుముద్ద, బాల సంజీవని, పాలు, గుడ్లు వంటి పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో అంగన్వాడీ కేంద్రాల ఆధునికీకరణతోపాటు పోషకాహారం, విద్యా ఆరోగ్య సేవలను గ్రామస్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొత్తం 3230 మంది గర్భిణులకు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాల ను అప్ గ్రేడ్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అవసరమని తెలిపారు. ఈ క్రమంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరో గ్య సిబ్బందికి సమా చారం అంది స్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమ ంగా పంపిణీ చేయా లని సూచిం చారు. అనం తరం ప్రభుత్వ పరం గా సరుకులు సక్రమ ంగా అందు తున్నాయా ? లేదా ? అని అంగన్ వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీని పై అంగన్వాడి కార్య కర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు సమత,మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకల సత్యం, డివిజన్ అధ్యక్షులు కుద్దూస్, చిలకా వెంకట్, కోట పిచ్చిరెడ్డి, ఫారుక్, వంగర ఏడుకొండలు, పద్మావతి, విజయ్, భాషి తదితరులు పాల్గొన్నారు.

# అతి పురాతనమైనది పూరీ జగన్నాథుని రథయాత్ర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఈ ప్రపంచంలోనే అతి పురాతనమైన రథయాత్ర పూరీ జగన్నాథుని రథయాత్ర. ఇది ఎన్ని వేల సంవత్సరాలకు ముందు మొదలైందో కూడా తెలియదు. అందుకే బ్రహ్మపురాణం, పద్మపురాణం, స్కందపురాణంలాంటి పురాణాలలో సైతం ఈ రథయాత్ర గురించి కనిపిస్తుంది. జులై 7న పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవం జరగనుండగా ఈసారి ఒకే రోజున నవయవ్వన వేడుక, నేత్రోత్సవం, ఘోషయాత్ర నేత్రపర్వంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. చివరిసారిగా 1971లో ఒకే రోజున మూడు వేడుకలు జరగ్గా 53 ఏండ్ల తర్వాత ఇది పునరావృతమైంది. ప్రపంచంలో ఏ గుడిలో అయినా ఉత్సవ విగ్రహాలను మాత్రమే ఊరేగింపుకి వాడతారు. కానీ పూరీలో అలాకాదు! సాక్షాత్తు గర్భగుడిలో ఉండే దేవుళ్లే గుడి బయటకు వస్తారు. ఆ సమయంలో వాళ్లని ఏ మతం వాళ్లయినా చూడవచ్చు. ఈ జగన్నాథుని రథయాత్ర కోసం ప్రతిసారి కొత్త రథాలను తయారుచేస్తారు. వీటి తయారీని అక్షయతృతీయ రోజున మొదలుపెడతారు. జగన్నాథుడి కోసం చేసే రథాన్ని గరుడధ్వజం అనీ బలభద్రుని కోసం తయారుచేసే రథాన్ని తాళధ్వజం అనీ సుభద్ర కోసం తయారుచేసే రథాన్ని దేవదాలన అనీ పిలుస్తారు. ఈ రథాలని తయారుచేసేందుకు కొన్ని లెక్కలు ఉంటాయి. ఏ రథం ఎన్ని అడుగులు ఉండాలి. దానికి ఎన్ని చక్రాలు ఉండాలి. ఆ చక్రాలు ఎంత ఎత్తు ఉండాలిలాంటి లెక్కల్ని తూచాతప్పకుండా పాటించాలి. రథాన్ని తయారుచేసేందుకు ఎన్ని చెక్కముక్కలు వాడాలో కూడా లెక్క ఉంటుంది. ఈ లోకంలో ఎంతోమంది రాజులు ఉండవచ్చు. కానీ పూరీకి నాయకుడు మాత్రం జగన్నాథుడే. అందుకు గుర్తుగా పూరీ రాజు, జగన్నాథుని రథయాత్ర మొదలయ్యే ముందు ఆ రథం ముందర బంగారు చీపురతో ఊడుస్తాడు. మామూలు రథయాత్రలు ఊరంతా తిరిగి చివరికి గుడికే చేరుకుంటాయి. కానీ జగన్నాథ రథయాత్ర అలా కాదు. జగన్నాథుడికి గుండిచా అనే పిన్నిగారు ఉన్నారు. ఆవిడ ఉండే గుడి పూరీ ఆలయానికి ఓ రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జగన్నాథుడు ఓ తొమ్మిదిరోజుల పాటు ఆ ఆలయంలో ఉంటాడు. తిరిగి ఆషాఢమాసంలోని పదోరోజున పూరీ గుడికి చేరుకుంటాడు. మన దగ్గర రాములవారి కళ్యాణం రోజు తప్పకుండా వర్షం పడుతుందనే నమ్మకం ఉంది. అలాగే జగన్నాథ రథయాత్రలో కూడా ప్రతిసారీ వర్షం పడటం ఓ విశేషం. జగన్నాథుడికి తన గుడిని వదిలి వెళ్లడం ఇష్టం ఉండదేమో! అందుకే ఎవరు ఎంత ప్రయత్నించినా కూడా రథం కదలదు. కొన్ని గంటలపాటు కొన్ని వేలమంది కలిసి లాగితే కానీ రథం కదలడం మొదలవ్వదు. జగన్నాథుడు గుండిచా ఆలయం నుంచి తిరిగివచ్చే యాత్రని 'బహుద యాత్ర' అంటారు. ఆ యాత్రలో భాగంగా రథాలన్నీ 'మౌసీ మా' అనే గుడి దగ్గర ఆగి అక్కడ తమకి ఇష్టమైన ఓ ప్రసాదాన్ని స్వీకరించి బయల్దేరతాయి. జగన్నాథుడు తన గుడికి తిరిగి వచ్చిన తర్వాత 'సునా బేషా' అనే ఉత్సవం జరుగుతుంది. అంటే దేవుడి విగ్రహాలను బంగారు ఆభరణాలతో ముంచెత్తుతురన్నమాట! దీనికోసం దాదాపు 208 కిలోల బరువున్న నగలను ఉపయోగిస్తారు. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ యాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఏటా ఆషాడ శుద్ధ తదియ రోజున జరిగే ఈ రథయాత్రను వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచీ భక్తులు తరలివస్తుంటారు.

# సమస్యలపై మంత్రి లోకేశ్‌తో చర్చించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నియోజక వర్గ అభివృద్ధి.పలు ప్రధాన సమస్యలపై మంత్రి నారా లోకేశ్ తో చర్చించీనా ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఉదయం నారా లోకేశ్ ను మర్యాద పూర్వకంగా ఉండవల్లి లోని ఆయన నివాసంలో కలిసి.గత ప్రభుత్వ దోపిడీ. అనాలోచిత చర్యలతో నియోజకవర్గానికి జరిగిన నష్టం గురించి. మరియు యువగళం సమయంలో పలు సమస్యల్ని నారా లోకేశ్ కు తెలియ చేశాననీ .నేడు మరోసారి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే దృష్టి సారించేలా చొరవ తీసుకోవాలని ఆయన్ని అభ్యర్థించాననీ. మరియు కొండవీడుకోట ను సందర్శించి, ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై మీ ఆలోచనలు,కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రక పర్యాటక ప్రదే శానికి తగిన గుర్తింపు వచ్చేలా చూడాలని లోకేశ్ ను కోరాను అని. తదుపరి ఆయన వెంటనే తన సమ్మతి తెలియచేయాగ. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు ఇప్పటికీ చట్టాన్ని బేఖాతరు చేయకుండా వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ యథేచ్ఛగా కూట మిప్రభుత్వం పై తప్పుడు విమర్శ లు చేస్తున్నారని. వారిపై చట్టప్రకా రం కఠినచర్యలు తీసుకోవాలని లోకేశను కోరగా. దానిపై ఆయన స్పందిస్తూ .తప్పుచేసిన వారె ఏవరూ న్యాయస్థానాల నుంచి తప్పించుకోలేరని, కాలాతీతమైనా కచ్చితంగా వైసీపీ కాలకేయులకు తగిన శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. 'కార్యకర్తే అధినేత'అనే నినాదం తో పార్టీ శ్రేణులకు తగిన గుర్తింపునిచ్చిందని, మరియు సూపర్-సిక్స్ అమలైతే టీడీపీ. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి మైలేజ్ వస్తుందని లోకేశ్ కు తెలియచేశానని. అదేవిధంగా తల్లికి వందనం పథకంతో వైసీపీ నేతలు చేసే టటువంటి చౌకబారు విమర్శలకు చెక్ పెట్టారని లోకేశ్ ని అభినందించడం జరిగింది అని. ఇటీవలే పథకం అమలుపై స్వయంగా మహిళల యొక్క అభిప్రాయాలు తెలుసు కున్నానని..వారు ప్రభుత్వంపై, ముఖ్యంగా తమ పనితీరుపై ఎంతో సంతోషంగా ఉన్నారని లోకేశ్ కు తెలియ చేశానని అదే విధంగా. ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతు న్న నూతన సంస్కరణ లపై లోకేశ్ ని అడిగి తెలుసుకున్నాననీ. మరియు కూటమి ప్రభు త్వ%శీ% ఏడాది పాలనలో నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి.సంక్షేమాన్ని లోకేశ్ కు తెలియచేయ గా.సుపరి పాలనలో తొలిఅడుగు లో భాగంగా త్వరలో నియోజక వర్గంలో చేపట్టబోయే పలు అభి వృద్ధి పనుల గురించి చర్చించి నట్లు పత్రిక సమావేశంలో ప్రత్తిపాటి తెలియచేశారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను అందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం ఐఎంఈ భవనం నందు ఇండక్షన్ స్టవ్ ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని విద్యార్థులకు శుభ్రతతో కూడిన ఆహారం తయారు చేయుటకు ఇండక్షన్ స్టవ్ లను అందించారు అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడుతూ అంగన్వాడీ పాఠశాలల పరిస్థితులు పిల్లల హాజరు పోషణఆహార నిర్వహణ వంట సామాగ్రి పిల్లల ఆరోగ్య పరిస్థితులు పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు సేవలను అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు, అభివృద్ధి







(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథానులో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు నాయుడు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు.. పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకౌవుట్**

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్థవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యిండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు." అని సీఎంస్పష్టం చేశారు.

**ప్రభుత్వమే, పోలీసులే కాదు...**

**యువత కూడా టెక్నాలజీ బాట పట్టాలి**

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాక్ థాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు.. పాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను.. సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే.. ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు.. తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం.. అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడు కంట్రోల్ చేశాం. ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది.. ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే.. ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ది పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ.. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది." అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## సబ్సిడీపై జనుము విత్తనాలు పంపిణీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి యు. నరసింహారావు చినపలకలూరు గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. సబ్సిడీ పై జనుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కౌలు రైతు కార్డుల యొక్క ప్రయోజనాలను వివరించి రైతులు అందరూ కౌలు రైతు కార్డుల తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రూరల్ మండల వ్యవసాయ అధికారి కిషోర్, గ్రామ వీ ఏ ఏ నిహారిక, రైతు సోదరులు పాల్గొన్నారు.

## రజిని ఇంట పతకాల పంట



(మొదటి పేజీ తరువాయి)

క్రీడలను ఆడి మన దేశానికి బహుమతులు తీసుకువచ్చారు. పేరు ప్రఖ్యాతలు తెచ్చింది అనడానికి 36 ఏళ్ల తర్వాత జరిగిన ఒలంపిక్స్ కి ఎంపిక కావడమే ఇందుకు నిదర్శనం. ఆమె ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ బోర్డ్ షాప్ లో మెంబర్ పదవిని ఇచ్చి గౌరవించారు. దీంతో ఆమె స్వగ్రామం, మెట్టినిల్లులో హర్షం వ్యక్తం అవుతోంది. రజని భారత మహిళా జాతీయ ఫీల్డ్ హాకీ జట్టుకు గోల్ కీపర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతీయ ఫీల్డ్ హాకీ క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. 1990 జూన్ 9న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి సమీపంలోని యెర్రవారిపాలెం అనే గ్రామంలో జన్మించారు. అయితే ఆమె పాఠశాల రోజుల్లోనే హాకీ ఆడటం ప్రారంభించింది. ప్రారంభంలో, ఆమె వాలీబాల్ ఆడింది కానీ ఆమె ఎత్తు కారణంగా హాకీ జట్టుకు గోల్ కీపర్‌గా ఉండాలని కోరారు..

**కెరీర్ ముఖ్యాంశాలు**

ఒలింపిక్ అనుభవం 36 సంవత్సరాల విరామం తర్వాత 2016లో రియో ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. ఆ తరువాత భారత జట్టులో రజని కి స్థానం దక్కింది. ఆసియా క్రీడలు జకార్తాలో 2018 లో జరిగిన ఆసియా క్రీడల్లో ఆమె రజత పతకం గెలుచుకునీ గుర్తింపు పొందారు. 2022 లో కామన్వెల్త్ క్రీడలు బర్మింగ్‌హామ్‌లో జరిగాయి.ఈ కామన్వెల్త్ క్రీడల్లో కాంస్య పతకం గెలిచిన జట్టులో రజని కూడా ఉండటం విశేషం. ఇవే కాక దేశం గర్వించదగ్గ ఎన్నో పతకాలు సాధించారు. ఆమె 2017 ఆసియా కప్‌లో బంగారు పతకాన్ని , 2013, 2022లో కాంస్య పతకాలను గెలుచుకుంది. అంతర్జాతీయ క్యాప్‌లు రజని 96 కంటే ఎక్కువ అంతర్జాతీయ క్యాప్‌లను కలిగి ఉంది. ఎఫ్ హెచ్ ఐ ప్రపంచ కప్ , ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీతో సహా అనేక టోర్నమెంట్‌లలో ఆడింది. అవార్డులు గుర్తింపు పొందారు. ఉత్తమ గోల్ కీపర్ అవార్డు ఆమె 2013 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఉత్తమ గోల్ కీపర్ అవార్డును అందుకున్నారు.

## నవ వధువుపై అత్యాచార యత్నం

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా అమరావతి మండలంలో దారుణం జరిగింది. అత్తలూరులో ఇరవై రోజుల క్రితం వివాహమైన నవ వధువుపై అత్యాచార యత్నం జరిగింది. భర్త ఇంట్లోలేని సమయంలో ముగ్గురు వ్యక్తులు వివాహితను వేధిస్తున్న కేసు నమోదైంది. అత్యాచారయత్నం చేస్తున్న సమయంలో వీడియో రికార్డింగ్ చేస్తుండగా స్థానిక యువకుడు గుర్తించి అడ్డుకున్నాడు. దీంతో నిందుతులు అక్కడినుంచి పారిపోగా ఈ ఘటనతో తీవ్ర మనస్థాపం చెందిన యువతి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ప్రస్తుతం జిజిహెచ్‌లో చికిత్స పొందుతోంది. భర్త, కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అమరావతి పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి పరారీలోవున్న నిందితులకోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## రేపు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రేపు జూన్ 28, శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు జిల్లాలోని ఎస్సీ,ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికనువినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.



## చిలువూరు గ్రామంలో

# ఎల్ఓసి చెక్కు పంపిణి

### - మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేసిన స్థానిక నాయకులు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామానికి చెందిన కాజా సాహెబ్ సుహానా దంపతుల పసిబిడ్డ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసి చెక్కును స్థానిక నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు . ఖాజా సాహెబ్ సుహానా కుటుంబ సభ్యులకు వైద్య సహాయం నిమిత్తం నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య ,మాజీ జడ్పిటిసి యే ళ్ళ జయలక్ష్మి చిలువూరు శేషగిరి పాల్గొని పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ సుహానా బిడ్డకు మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు .ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం సహాయనిధి ద్వారా ఆదుకుంటుందన్నారు . ఈ కార్యక్రమంలో చిలువూరు ఏసు పాదం ,నూరుద్దీన్ , ఆలపాటి రామారావు జానీ బాషా, కరుణాకర్, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## చలో తెనాలి కార్యక్రమాన్ని

# జయప్రదం చేయాలి



దుగ్గిరాల మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో జూన్ 28న చలో. తెనాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ చిలువూరు గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ తెనాలి పోలీసులు దళిత మైనారిటీ యువకులపై అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో బహిరంగ ప్రదేశాల్లో అరికాళ్ళపై లాఠీలు విరిగేటట్లు అమానుషంగా దాడి చేసిన సంఘటనపై హైకోర్టు సిటింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని కోరారు .చట్ట ఉల్లంఘనకు పాల్పడిన తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రాములు నాయక్ ,తెనాలి 3 టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ బాబు తో పాటు పాల్గొన్న పోలీసులపై కేసులను నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు .పోలీసులు నేరస్తులను అరెస్ట్ చేసి కోర్టుకు పంపించడమే వాళ్ళ బాధ్యత తప్ప శిక్షించడం కాదని చెప్పారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి ప్రజాప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు, పోలీస్ వ్యతిరేక చర్యలను బలపరుస్తున్న వ్యాఖ్యలపై ఉన్నత న్యాయస్థానాలు ,జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని. కోరారు. జూన్ 28న తెనాలిలో జరిగే సదస్సును రాజకీయ పార్టీ నేతలు ,సామాజిక ఉద్యమకారులు ,న్యాయవాద సంఘాలు, పౌరహక్కుల సంఘాలు, దళిత బహుజన ప్రజా సంఘాలు, మానవతావాదులు ,సదస్సులోభాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తూ, సదస్సును జయప్రదం చేయాలని కోరారు ..ఈ కార్యక్రమంలో ఏం. అంజయ్య ,టి. రామారావు ,కె .దావీదు ,ఎన్ .శ్రీనివాసరావు ,ఎన్ .కృష్ణ ,కే. శ్రీరాములు ,కె .అర్జున్ ,ఎన్. వెంకటేశ్వరరావు, ఎన్. నరసింహారావు ,తదితరులు పాల్గొన్నారు.

# కూటమి చర్యలను ఖండించిన చింతా

గుంటూరు, (మేజర్ న్యూస్): రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక హొటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న విధానాలను దుయ్యబట్టారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడమే కాకుండా ప్రతి కుగ్రామములో కూడా ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించినట్టు చెప్పారు. ప్రతి పేద బిడ్డ, ప్రతి రైతు కూలీ బిడ్డ ఎస్సీ గాని ఎస్టీ గాని,ఓబీసీ గాని, మైనారిటీలలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలను దేశం మొత్తం ప్రారంభించినట్టు పేర్కొన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 35వేల ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాం. ఈరోజు కూటమి ప్రభుత్వం ఈ ప్రాథమిక పాఠశాలల మీద కుట్ర పన్నుతూ ఉందని ఆరోపించారు. 35 వేల ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం 5వేల పాఠశాలను తగ్గించారని, ఈ సంవత్సరం మరొక 5వేల పాఠశాలలు తగ్గించాలి అనుకుంటున్నారని రాబోయేటువంటి మూడు నాలుగు సంవత్సరాలలో 35000 ఉన్న పాఠశాలల్లో పదివేల లోపు పాఠశాలలకు తీసుకురావాలన్న కుట్రతో ఈరోజు కూటమి ప్రభుత్వం వెళతావుందని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి పేద బిడ్డలు చదువుకోవటం పేద బిడ్డలు ఇంగ్లీష్ నేర్చుకోవడం కూడా ఇష్టం లేదన్నారు.. అందుకే ఈ ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్ కాన్సెప్ట్ కింద ఒక్కొక్క పంచాయతీలో ఒక్కొక్క స్కూల్ పెట్టాలన్న దురాలోచనలతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెళతావుందన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము తీసుకొచ్చినటువంటి ప్రాథమిక పాఠశాలలను తొలగిస్తే



ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. పేదోళ్ళ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినటువంటి ప్రాథమిక పాఠశాలలను తగ్గించే హక్కు ఎవరిచ్చారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబీసీలకు,బీసీ,ఎస్సీ, మైనార్టీ లకు అన్యాయం జరుగుతుంటే ఓబీసీలకి పెద్ద పీటవేశామంటారు. చంద్రబాబు 15 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశాడు అని ప్రశ్నిస్తున్నానన్నారు. ఒక ఓబీసీ మహిళను ఆయన సొంత నియోజకవర్గం కుప్పంలో అప్పు కట్టలేదని చెట్టుకు కట్టేసి కొట్టారని, ఇది ఆంధ్రప్రదేశ్ లో ఓబిసిల పరిస్థితని చింతా మోహన్ ఎద్దేవా చేశారు. తెనాలిలో ఒక దళిత యువకుడిని కాళ్లు చేతులు కట్టేసి పోలీసులు నడి రోడ్డు మీద అత్యంత పాశవికంగా లాటీలతో కొట్టారని పేర్కొన్నారు. గిరిజనుల ఖనిజ సంపదను దోచుకునేందుకు గిరిజనుల మార్గాంగాలను కోసి తీవ్రంగా హింసించడం దుర్మార్గమన్నారు. అమరావతి దేవతల రాజధాని కాదని, కార్పొరేట్ రాజధానిగా మార్చారని, అమరావతి ని అవినీతి రాజధాని గా మార్చవద్దని చంద్రబాబుకు చింతా సూచించారు.

# పొగాకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### - రైతు సంఘం డిమాండ్



మేజర్ న్యూస్ పెదనందిపాడు: పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాలలో వెంటనే పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే, ఆందోళనకు సిద్ధం. రైతు సంఘం.దిదిదిపెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు వెంటనే చేయకపోతే ఆందోళనలకు సిద్ధపడతామని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం కాకుమాను మండలం బి కే పాలెం లో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, ఇతర పొగాకు రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కొనుగోలు కేంద్రంలో కాకుమాను మండల రైతులు పండించిన పొగాకు కొనుగోలు చేయడం లేదన్నారు. కాకుమాను మండలం కు సంబంధించిన రైతులకు ఎక్కడో 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెదకాకాని వద్ద కొనుగోలు కేంద్రం కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెదనందిపాడుకు చెందిన రైతులకు గుంటూరు చుట్టగుంట వద్ద ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కేటాయించారని చెప్పారు. రైతులు చెమటోడ్చి, ఆరుగాలం శ్రమించి, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని పొగాకు పండించారని తెలిపారు. గిట్టుబాటు ధరలు లేక ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో అమ్ముకోవడానికి కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడాల్సి వస్తుందన్నారు. పెదకాకాని, గుంటూరులో ఉన్న పొగాకు కొనుగోలు కేంద్రాలకు వెళ్లడానికి రైతులకు రవాణా ఖర్చులు ఎక్కువగా అవుతున్నాయన్నారు. తీసుకువెళ్లిన పొగాకు చెక్కులు రిజెక్ట్ అయితే వెనక్కి తీసుకురావడం సమస్యగా ఉందన్నారు. అక్కడ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం వ్యవసాయ మంత్రి హామీ ఇచ్చిన విధంగా మంచి క్వాలిటీ క్వింటాకు 12,000, నాసిరకం క్వింటాలకు 6,000 ప్రకటించారని, అయితే మార్క్ ఫెడ్ అధికారులు రెండో క్వాలిటీ పేర 9,000 రూపాయలు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఈ విధానాన్ని తొలగించాలన్నారు. వ్యవసాయ మంత్రి చెప్పిన విధంగా రెండు రకాలు 12,000, 6,000 రూపాయలు మద్దతు ధర కొనసాగించాలన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నియోజకవర్గంలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గురించి పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల వద్ద ఉన్న పొగాకు చివరి కాడ మిగలకుండా మార్క్ ఫెడ్ అధికారులు కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలని కోరారు. ప్రభుత్వం వందల కోట్లు పొగాకు రైతుల అకౌంట్లో వేసామని మోసపూరిత మాటలు చెప్పటం సమంజసం కాదన్నారు. వెంటనే పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు మండలాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## అక్రమ మైనింగ్ చేస్తున్న వ్యక్తులను

# అడ్డుకున్న కాకుమాను తాసిల్దార్ వెంకటస్వామి

పత్తిపాడు మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా,కాకుమాను మండలం గరికపాడు లో అక్రమ మైనింగ్ పై స్పందించిన స్థానిక తహసిల్దార్ బి వెంకట్ స్వామి మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు మైనింగ్ పర్మిషన్ ఉంటేనే చేయండి లేదంటే కేసు నమోదు చేస్తానని హెచ్చరించారు స్థానిక వీఆర్వో వీఆర్ఏలు ఇకనుండి మైనింగ్ జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా ఉండాలి అని హెచ్చరించినారు.



# పదవులు బాధ్యతతో నిర్వర్తించాలి..!

● సమస్యలపై నిర్లక్ష్యం పాటిస్తే చర్యలు తప్పవు..! ● పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!!

● సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి





వెల్దుర్తి, మేజర్ న్యూస్ : ప్రజలు అందించిన పదవులను బాధ్యతతో నిర్వర్తించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధరణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులు సభకు వివరించారు. అనంతరం నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అలుగుమల్లి సంజీవ్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పాలన అందించాలని సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి.., గ్రౌండ్ లెవల్ పరిష్కరిస్తే.., వారికి ఎమ్మెల్యే వద్దకు వచ్చే పని ఉండదని.., బాధ్యతగా ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరారు. అలానే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సుపరిపాలనను చూశారని, మారుమూల పల్లెల్లో సైతం అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని వివరించారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అర్హులకు పించన్లు అందిస్తున్నామని, ఒకటొవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని గుర్తు చేశారు.

**పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!**

మాజీ ఎమ్మెల్యే దుర్గాంబ హయంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి.., అనేక గ్రామాలకు సాగు,తాగు నీరు అందించిందని, అటువంటి ప్రాజెక్ట్ ను రైతులు పార్టీలకు అతీతంగా కాపాడుకోవాలని కోరారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేనన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం చేపడుతోందని చేప్పారు. దశాబ్దాలనాటి కల వరికపూడిశెలను నిర్మించి తీరుతామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 130 గ్రామాలకు తాగునీరు అందించే మెగా వాటర్ గ్రీడ్ ను మన నియోజకవర్గంలో చేపడుతున్నామని వెల్లడించారు. దాదాపు రూ. 850 కోట్లతో నాగార్జునసాగర్ మేకలగొంది వద్ద హెవీ మోటర్స్ తో, స్టోరేజ్ వాటర్ ట్యాంకులతో భారీ నిర్మాణాలు చేపట్టి.., వాటి ద్వారా మరో రెండు నియోజకవర్గాలకు సైతం తాగునీటిని ఇక్కడి నుంచే అందించబోతున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ కు వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా శంకుస్థాపన చేయనున్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్ రావు, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫణిధంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం..

సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలంలోని ఫణిదం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమములో భాగంగా స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కవిత మాట్లాడుతూ పొగాకు దాని ఉత్పత్తులను వినియోగించుటవలన కలిగే అనర్థాలను గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించటమైనది. యుక్త వయస్సులోనే చాలామంది సిగరెట్టు, బీడీ, పాన్ పరాగ్, పాన్ మసాలా ,ఇతర పొగాకు ఉత్పత్తులను వాడుట వలన ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ బారిన పడి చిన్న వయసులోనే తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందువలన పొగాకు దాని ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించినారు. స్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఏ. పద్మలత మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల కమిటీలు ప్రజలకు పొగాకు వాడుట వలన కలిగే అనర్థాలను తెలియజేసి అవగాహన కల్పించి పొగాకు రహిత గ్రామానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన




పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులు 1. దార్ల గోపీచంద్, 2. వలేటి లాస్య 3. కొల్లా జితేంద్ర ఫణి లకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున ప్రశంసా పత్రము, స్కూల్ బ్యాగ్ బహుమతులుగా అందింజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్లు భాస్కర్ రావు, పి. చక్రవర్తి, ఎల్. పిచ్చయ్య , ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ కైవసం చేసుకున్న గురుకుల విద్యార్థి సాయి చరణ్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి ట్రిబుల్ ఐటీ కైవసం చేసుకున్న సాయి చరణ్. ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల సత్తెనపల్లి లో చదువుతున్న మిరియాల సాయి శ్రీ చరణ్ ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ ఫలితాలలో నూజివీడు క్యాంపస్ లో అర్హత సాధించినట్లుగా బాలుర గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు భట్టిప్రోలు జాన్సన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, సెక్రటరీ వి ప్రసన్న వెంకటేష్, గురుకుల పాఠశాల విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ మొదటి నుండి కనబరిచారని ఆయన పేర్కొన్నారు. వారికి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు. విద్యార్థి సాయి శ్రీ చరణ్ పదవ తరగతి ఫలితాలలో 587 మార్కులు సాధించినట్లు, మండల స్థాయిలో ప్రథమంగా నిలిచినట్లు తెలిపి ఆ విద్యార్థి యొక్క ఉన్నతికి సహకరించిన జిల్లా సమన్వయకర్త పద్మజ కి అలాగే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి అడుగులు

- చారిత్రాత్మక సంపదను కాపాడుదాం..!

-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల మేజర్ న్యూస్: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పురాతన ఆలయాలకు నూతన సొగబులు తీసుకొచ్చేందకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుంది అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయాల అభివృద్ధికి ఎండోమెంట్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. అంతరాలయం, వెలపల వైపు ఉన్న కట్టడాలను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పురాతన కట్టడాల స్థానంలో నూతన కట్టడాలను నిర్మించేందకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆలయానికి ఉత్తరం దిక్కున ఉన్న రథశాల పక్కన గోడను తీసివేసి.., ప్రతి వైకుంఠ ఏకదశికి భక్తులకు ఉత్తర ద్వారా దర్శనార్థం కల్పించేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందని అధికారులతో ఎమ్మెల్యే ప్రస్తావించారు. అలానే ఆలయంలో శాస్త్ర విరుద్ధంగా ఉన్న వాటిని శాస్త్రోక్తంగా నిర్మించాల్సిన కట్టడాలను గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు.

**చారిత్రాత్మక సంపదను కాపాడుకుందాం..!**

పల్నాడు అంటే పౌరుషాలకే కాదు.., చారిత్రాత్మక కట్టడాలకు, సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు అని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు.నియోజకవర్గంలో సత్రశాల, ఎత్తిపోతల, నాగార్జున సాగర్ కొండపై ఉన్న బౌద్ధారామాలు చరిత్రకు ఎంతో ప్రసిద్ధి చెందినవి అని ఆయన పేర్కొన్నారు. వీటి పునరుద్ధరణకు అవసమైన నిధులు కేటాయించాలని గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి,వినతిపత్రం సమర్పించామన్నారు. స్పందించిన చంద్రబాబు.. పురాతన ఆలయాలు, చారిత్రాత్మకట్టాడాలను రక్షించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తునని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు.

## ప్రజా సమస్యల ప్రజావేదిక పాల్గొన్న ఎమ్మెల్యే డా చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నియోజకవర్గంలోని ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను అందుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని ప్రజా వద్ద నుండి ఇంటి స్థలాలు పింఛన్ వంటి వినతి పత్రాలు వస్తున్నాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం కూటమి నాయకులు పాల్గొన్నారు...

స్వర్ణ విజేతకు అభినందనలు తెలిపిన

# లోక్ జనశక్తి పార్టీ నేత

- పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాతీయ స్థాయిల్లో సత్తెనపల్లి
- రెండు స్వర్ణ పతకాలు సాధించిన వంశీకృష్ణ



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రం దేవనగిరిలో జరుగుతున్న జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన పసుపులేటి వంశీ కృష్ణ రెండు స్వర్ణ పతకాలు కైవసం చేసుకొన్న పసుపులేటి వంశీకృష్ణ లోక్ జన శక్తి పార్టీ పల్నాడు అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయకుమార్ అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో సత్తెనపల్లి సత్తా చాటారన్నారు. ఈనెల 22 నుంచి 30 వరకు పురుషుల సీనియర్ జ్యూనియర్, సబ్ జూనియర్, మహిళా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి. పోటీలలో రాష్ట్ర జట్టులో పాల్గొన్న వంశీ కృష్ణ 83 కిలో ల విభాగం, డీడ్ లిఫ్ట్ 285 కిలో లు, 737.5 కిలోలు విభాగంలో రెండు స్వర్ణ పతకాలు సాధించాడు. అమెరికాలో ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 3 వరకు జరిగే అంతర్జాతీయ ఛాంపియన్షిప్ పోటీలకు ఆయన ఎంపికయ్యాడు. రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మెంబర్స్, పల్నాడు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ కోచ్ అంతర్జాతీయ క్రీడాకారులైన పసుపులేటి సురేష్ పలువురు క్రీడాకారులను అభినందించారు.

## ఈరే మినిస్టర్స్ సేవలు అభినందనీయం



తెనాలి, మేజర్ న్యూస్ : ఈరే మినిస్ట్రీస్ అధినేత, దైవ సేవకులు, బిషప్ కత్తెర సుధీర్ కుమార్ కుమారుడు రెవరెండ్ కత్తెర జాన్ సెల్విన్ లు విదేశీ పర్యటన ముగించుకొని తెనాలికి క్షేమంగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారి అభిమానులు కృతజ్ఞత ఆరాధన కూడిక ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐతానగర్ ప్యాడిసన్ పేటలో గల ఈరే న్యూ లైఫ్ ఫ్యామిలీ వర్షిప్ చర్చ్ లో జరిగిన కృతజ్ఞనత ఆరాధన కార్యక్రమానికి తెనాలి మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధి బర్నబాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బిషప్ సుధీర్ కుమార్, జాన్ సెల్విన్లను అభిమానులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులైన దైవ సేవకులు, అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగిస్తూ బిషప్ సుధీర్ కుమార్ దేవుని సేవలో మరింత బలంగా వాడబడాలని, ఆయన బాటలోనే జాన్ సెల్విన్ దేవుని పరిచర్యలో బలంగా వాడబడాలని కోరుకుంటూ ప్రార్థనా ఆశీర్వాదాలు అందజేశారు. బిషప్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో సైతం మా విదేశీ పర్యటన ఎంతో గొప్పగా జరిగించిన దేవునికి కృతజ్ఞత స్తుతులు చెల్లించారు. స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞత ఆరాధనకు హాజరైన తెనాలి పట్టణ పాస్టర్ ఫెలోషిప్, తెనాలి రూరల్ మండలం పాస్టర్ ఫెలోషిప్, దుగ్గిరాల కొల్లిపర మండలాల పాస్టర్ ఫెలోషిప్ ల అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా పరిసర ప్రాంతాల ఫెలోషిప్లు ఏర్పడ్డాయని అందరం ఐక్యతతో ముందుకు సాగుతామని తెలిపారు. ఆ కార్యక్రమంలో దైవ సేవకులు కూచిపూడి అబ్రహం, రెవరెండ్ ఏ భాను ప్రసాద్, రెవరెండ్ సర్వోన్నతరావు, జే ప్రభుదాస్ చిల్లా జాన్ వరప్రసాదరావు, మద్రిపూడి జాన్ బాబు, ఎబెజ్, సురేష్, పాస్టర్ పల్లె స్వామియేలు, యనుమల ఈశ్వర్, మార్టిన్ లూథర్ బాబు, కారుమూరి జకరయ్య, కృప దానం, దేవిడ్,గిద్యోను, తెనాలి పట్టణ, తెనాలి మండల, కొల్లిపర, దుగ్గిరాల మండలాల పాస్టర్లు, ఈ రే మినిస్ట్రీస్ ఉద్యోగులు, సంఘస్తులు అభిమానులు పాల్గొన్నారు.

ఏటీఎం మోడల్ సాగుతో

# రైతులకు365 నిరంతరం ఆదాయం!

- పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమరకుమారి



నరసరావుపేట మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయ విధానంలో ఏటీఎం మోడల్ లో (ఎనీ టైం మనీ) పద్ధతుల్లో సాగు చేస్తే రైతులకు 365 రోజులు నిరంతరం ఆదాయాన్ని పొందువచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి అన్నారు శుక్రవారం ఈపూరు మండలంలోని ఈపూరు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతు మద్దం ఆదిలక్ష్మి 20 సెంట్ల విస్తీర్ణం భూమిలో ఏటీఎం మోడల్ విధానాన్ని వేయడం జరిగింది. ఈ మోడల్ లో భూమిని చదునుగా చేసి నాలుగు అడుగుల వెడల్పు బెడ్లుగా, ఒక అడుగు నీటి కాలువలుగా, ఏర్పాటుచేసి 100 కేజీ లు ఘనసేవామృతం బెడ్స్ పై వేసి ఆ తర్వాత విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసి బెడ్లపై 18 రకాల దుంపజాతి, తీగజాతి, ఆకుకూరలు, కూరగాయలు, బోర్డర్ క్రాప్ గా మొక్కజొన్న వేయడం జరిగింది. ఈ విధంగా వేయడం ద్వారా రైతుకి 30 రోజుల నుండి ఆకుకూరల ద్వారా ఆదాయం రావడం మొదలవుతుంది, ఆ తరువాత దుంప జాతి, తీగజాతి కూరగాయల ద్వారా నిరంతరం ఆదాయం వస్తుంది. ఆకుకూరలు, దుంప జాతి అయిపోయిన తర్వాత మరల తిరిగి ఘనజీవామృతంతో కలిపి విత్తనాలు వేయడం ద్వారా రైతుకి నిరంతరం ఆదాయం రావడం జరుగుతుంది . ఈ విధంగా చేయడం ద్వారా ఒక్క నెలకు రైతుకి 10వేల నుండి 15వేల వరకు ఆదాయము లభిస్తుందని అంతేకాకుండా ఈ మోడల్ లో చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని తెలియజేయడం జరిగింది . అంతేకాకుండా భూమి సారవంతం అవుతుందని భూమికి ఉత్పాదక శక్తి పెరుగుతుందని తెలియజేసినారు. రసాయన వ్యవసాయ విధానాల ద్వారా అప్పుల ఊబిలోనికి వెళ్ళిపోతున్న రైతులకు ఈ ఏటీఎం మోడల్ ఒక మార్గదర్శకమని రైతుల కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టిని సాధించాలి అంటే అందరు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానములోని మోడల్స్ ఆచరించాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించినటువంటి ఆహార ఉత్పత్తులను తినడం వలన హాస్పిటల్స్ కి వెచ్చించే ఖర్చు తగ్గుతుందని, భయంకరమైన క్యాన్సర్ రక్తహీనత షుగర్ వ్యాధుల నుండి బయటపడవచ్చని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమం నకు డి పి ఎం యు సిబ్బంది వినుకొండ డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం....

# పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా"చదలవాడ





నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట మండలం అచ్చమ్మపాలెం గ్రామం నందు గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే చదలవాడను గ్రామ నాయకులు ఘనంగా స్వాగతించారు గ్రామంలో నాయకులతో కలిసి ప్రతి ఇంటికి తిరిగారు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల గురించి అడిగి తీసుకున్నారు ప్రభుత్వం రైతులకు రాయితీ ద్వారా అందించే విత్తనలను రైతులకు అందించారు అదేవిధంగా రైతులకు వ్యవసాయం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించబోతున్నారని తెలిపారు ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పటైనా తర్వాత సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను ప్రజలకు వివరించారు అనంతరం గ్రామంలోని పాఠశాలలో పల్లెనిద్ర చేసారు ఈ కార్యక్రమం టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవాలో ఎమ్మెల్యే జూలకంటి దంపతులు



దుర్గి మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరియు ఆయన సతీమణి తో కలిసి శుక్రవారం దుర్గి మండలం అడిగొప్పులలోని శ్రీ నిదాన పాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయంని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి సన్నిధిలో వేదపండితుల నడుమ మంత్రోచ్చారణల, వేదపారాయణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఆదిశేషునాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులు,వేద పండితులు ఎమ్మెల్యే దంపతులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యాగంటి.వెంకటేశ్వర్లు, పంగులూరి పుల్లయ్య, సర్పంచ్ రమేష్ మరియు శెట్టిపల్లి నరసింహారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

75 తాళ్లూరులో

## మలేరియా మాసోత్సవ ర్యాలీ



పెదకూరపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు పీహెచ్సీలో మలేరియా పై అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు.డెంగ్యూ,చికెన్ గునియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమలను నివారించాలని డాక్టర్ మౌనిక తెలిపారు.మలేరియా మాసో త్సవంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### వినుకొండలో

# గంజాయి విక్రేతలు అరెస్ట్

## - రెండు కేజీల గంజాయి స్వాధీనం

వినుకొండ మేజర్ న్యూస్ :వినుకొండ పట్టణంలోని మసీదు మాన్యం ప్రాంతంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వినుకొండ పట్టణ ఎస్సై సమీర్ బాషా తెలిపిన వివరాల ప్రకారం, పులి నాగేంద్రం అనే మహిళ, శీలం నాగరాజు అనే వ్యక్తి మసీదు మాన్యం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేయగా వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సమీర్ బాషా తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అక్రమ గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై సమీర్ బాషా తెలిపారు.

### సత్తెనపల్లిలో న్యాయవాదులు

# విధుల బహిష్కరణ

- న్యాయవాదులపై పోలీసుల దాడిని ఖండించిన న్యాయవాదులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ లో న్యాయవాది అయిన బి.శ్యామ్ కుమార్ అనే న్యాయవాది పై మచిలీపట్నం డి.ఎస్.పి రాజు సదరు న్యాయవాది నీ దూషించి,అతనే దాడి చేసిన సంఘటనను తీవ్రంగా ఖండించారు.న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి,న్యాయవాదులపై పోలీసు జులుం నశించాలి అని,న్యాయవాద పరిరక్షణ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగూరి అజయ్ కుమార్,కళ్ళం వీర భాస్కరరెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు, జానీ ఖాజావలి, చావా బాబురావు,జొన్నలగడ్డ విజయ్ కుమార్, ఏ.వి. కృష్ణారెడ్డి, బూతుకూరి రామిరెడ్డి,ఉడుముల విద్యా సాగర్ రెడ్డి, యం.ఏడుకొండలు, తవ్వా హరనాథ్, ఉల్ల మధు, కాశీమాల మార్కు, బాదినేడి శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాస్,కూరపాటి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ను

# సందర్శించిన చంద్రబాబు



యడ్లపాడు,మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్తపాలెం పంచాయతీ పరిధి లో గల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించారు. శుక్రవారం జరిగిన గుంటూరు జిల్లా పర్యటనలో భాగం గా ఈ ప్లాంట్ ను సందర్శించారు.తొలుత పల్నాడు జిల్లా అధికారులు,ప్లాంట్ ఉద్యోగులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్లాంట్ ను ఆసాంతం పరిశీలించిన ముఖ్య మంత్రి చంద్రబాబు ప్లాంట్ లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. విజయవాడ, గుంటూరుతో పాటు మొత్తం 12 మున్సిపాలిటీల నుంచి ఘన వ్యర్థాలను గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ



ప్లాంట్ కు తరలిస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ప్రతిరోజూ 1,400 మెట్రిక్ టన్నుల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతోందని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి వెంట మున్సిపల్ శాఖామంత్రి పి.నారాయణ,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు,వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

## - అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## - ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు





వినుకొండ మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో గల రంగస్వామి ప్లాస్టిక్ వర్క్ వెంకటేశ్వర ట్రేడర్స్ (ప్లాస్టిక్ వ్యర్థాల గోదాము)లో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులతో కలిసి సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు తమని ఆదుకోవాలంటూ విలపిస్తూ చీఫ్ విప్ జీవి వద్ద మొరపెట్టుకున్నారు. ప్లాస్టిక్ చెత్త సేకరించే కంపెనీలో అగ్నిప్రమాదం జరగటం బాధాకరమని, ఇండస్ట్రీ యజమాని నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వలన ప్లాస్టిక్ వర్క్ స్టేటస్ లో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ భారీగా ఖాళీ బూడిద తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాదం సంఘటన వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యజమానికి అండగా నిలిచి ఆదుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల గోదాములు, కొన్ని పరిశ్రమలకు సంబంధించిన స్టాక్ పాయింట్ల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల కంపెనీలో అగ్నిప్రమాదం సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దళం హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని నరసరావుపేట, కురిచేడు నుంచి అగ్నిమాపదలాలని పిలిపించి మంటలను అదుపు చేసిన ఫైర్ అధికారులను సిబ్బందిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో అక్కడ చేరుకొని నీటి ట్యాంకర్లను తెప్పించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసిన కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు కడియాల లలిత్ సాగర్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర్రావు శ్రీనివాసరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు గుంటూరు రూరల్ మండలంలోని చోడవరం వద్ద గల ఆర్వీఆర్జేసీ కళాశాలలో ఓ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే నసీర్ కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి గురించి సీఎంకు వివరించారు. తొలుత సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల నసీర్ ను ఆప్యాయంగా పలకరించారు.. కష్టపడి పని చేస్తున్నారని, ఇదే విధంగా మరింత ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

## తురిమెళ్ళ కాలువ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం తురిమెళ్ళ గ్రామం మేజర్ కాలువ పనులను నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో పాటుపడుతున్నారని కాలువల ఆధునికరణ వలన రైతులకు ఎంత ప్రయోజకరణమని కాలువలలో పేరుకుపోయిన మురుగును అదేవిదంగా తుమ్మ చెట్టు రబ్బర్ చెట్టు రిటైనింగ్ వాల్స్ ను పునరుద్ధరీకరించడం వంటి పనులను చేపడుతున్నట్టు తెలియజేశారు గత వైసీపీ ప్రభుత్వంలో 5 సంవత్సరాలు ఒక్కసారి కూడా పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత కాలువల ఆధునికరణ కొరకు నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్టాన్ని అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రధాన వందలు ఎంతో సుఖశాంతులతో ఉన్నారని రైతులకు 20.000/- ఆర్థిక సహాయం అందించనున్నారని పోలవరం నిర్మాణం అమరావతి నిర్మాణం చేపట్టినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలం టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# నియోజకవర్గాల పునర్విభజన కలిసొచ్చేదెవరికి..!!


### ఇక కొత్త రాజకీయం మొదలు - జన గణన, కులగణన చేపట్టిన కేంద్రం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కొత్త రాజకీయం మొదలవుతోంది. ఇప్పటికే కూటమి వర్సస్ వైసీపీ మధ్య వ్యూహ ప్రతి వ్యూహాలతో సమరం ఆసక్తి కరంగా మారింది. ఇక.. కేంద్రం తాజాగా కులగణనతో సహా జనగణన కు నిర్ణయించింది. దీంతో.. రాష్ట్ర విభజన సమయం నుంచి వేచి చూస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఒక కొలిక్కి రానుంది. కేంద్రం పార్లమెంట్ స్థానాల దిశగానూ కసరత్తు చేస్తుం డటంతో.. తెలుగు రాష్ట్రాల్లో ఎంపీ.. ఎమ్మెల్యే స్థానాలు పెంపు ఖాయంగా కనిపిస్తోంది. ఇక, ఎక్కడె క్కడ ఈ స్థానాలు పెరగనున్నాయి.. ఏ పార్టీకి అనుకూలంగా ఉంటాయనేది చర్చగా మారింది.







**పునర్విభజన**

తెలుగు రాష్ట్రాలు ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న నియోజకవర్గాల పునర్విభజనకు రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు..తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 153కు పెరిగే అవకాశాలున్నాయి. దేశంలో జన గణన 2027కి పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఏపీలో లోక్ సభ స్థానాల సంఖ్య లో మార్పుల పైన జనగణన తరువాతనే స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్ సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. ఇదే కొనసాగితే.. ఇందులో దాదాపు ఆరు నుంచి ఎనిమిది వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**పెరిగే సీట్లు ఇలా**

ఇక, జనగణనతో పాటుగా కులగణన చేస్తుండటంతో... రిజర్వేషన్ శాతాల్లో మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. దీంతో.. ఎస్సీ - ఎస్టీ రిజర్వ్ స్థానాల సంఖ్య పెరగటం ఖాయమని భావిస్తు న్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలు కొన్ని జనరల్ కావటం ఖాయంగా కనిపిస్తోంది. ఇక.. పార్లమెంట్ కేంద్రంగా అసెంబ్లీ స్థానాలు రెండు వరకు పెరిగేలా పునర్విభజన చట్టంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో మూడు పార్టీల కూటమికి సీట్ల పెంపు కలిసొచ్చే అంశంగా అధికార పార్టీ నేతలు పేర్కొంటు న్నారు. కూటమి కలిసే ఉంటుందని.. సీట్లు గతంలో త్యాగం చేసిన వారికి ఈ సారి సీట్లు కేటాయింపుకు అవకాశం వస్తుందని చెబుతున్నా రు. అదే విధంగా ప్రతిపక్ష వైసీపీ నేతలు సైతం సామాజికంగా బీసీ, ఎస్సీ వర్గాల సంఖ్య పెరగటం ఖాయమని.. ఆ దామాషా ప్రకారం సీట్ల కేటాయించాల్సిన అంశం తమకు కలిసి వచ్చేదిగా చెబుతున్నారు.

**ఎవరి ధీమా వారిది**

నియోజకవర్గాల పునర్విభజనలో సామాజిక సమీకరణాలు.. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపు.. గెలుపు అవకాశాలను ప్రభావితం చేయనున్నాయి. 2009 లో చోటు చేసుకున్న పునర్విభజన ప్రక్రియ.. అదే ఏడాది జరిగిన ఎన్నికల గురించి ప్రస్తుతం పార్టీలు గుర్తు చేసుకుంటున్నాయి. దీంతో.. రాజకీయం గా ఈ నియోజకవర్గాల పునర్విభజన.. సీట్ల పెంపు ఏపీ పార్టీల భవిష్యత్ కు కీలకం కానుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్కో పార్లమెంట్ పరిధిని ఒక్కో జిల్లాగా మార్పు చేసారు. ఇక, ఇప్పుడు మహిళలకు స్థానాల రిజర్వేషన్.. లోక్ సభ సీట్ల పెంపు.. తదనుగుణంగా అసెంబ్లీ స్థానాల పెంపుతో జిల్లాల స్వరూపం మారే అవకాశం ఉంది. అయితే, 2029 నాటికే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందనే వాదన ఉన్నా... 20234 నాటికే అమలుకు అవకాశం ఉందనేది మరో అభిప్రాయం. దీంతో, ఈ ప్రక్రియ మొత్తంగా తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రం మార్చటం లో కీలకంగా మారనుంది.

# రేషన్ పంపిణీపై ప్రభుత్వం తాజా నిర్ణయం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం అమలు చేసిన రేషన్ వాహనాల ద్వారా పంపిణీ వ్యవస్థను రద్దు చేసిన తరువాత తిరిగి రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నారు. అదే సమయంలో వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, వీరి విషయంలో ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం అమలుకు సిద్ధం అయింది. ఈ రోజు నుంచే ఈ నిర్ణయం అమలు కానుంది. రేషన్ పంపిణీ విషయంలో ప్రభుత్వం మరో నిర్ణయం అమలుకు సిద్ధం అయింది. రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేస్తున్న సర్కార్.. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం ఐదు రోజుల ముందే రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుంచే (జూన్ 26) పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. వృద్ధులు, దివ్యాంగులకు ఈ రోజు నుంచే రేషన్ అందించే లా చర్యలు తీసుకున్నారు. ఈ నెల ప్రారంభంలో ఇంటింటికి రేషన్ సరఫరా పై వృద్ధులు, దివ్యాంగు లు సమాచార లోపంతో రేషన్ షాపుల వద్దకు రావటాన్ని అధికారులు గుర్తించారు. దీంతో వచ్చే నెలకు కాస్త ముందుగానే డోర్ డెలివరీ చేయాలని ప్రభుత్వం అధికారులకు, డీలర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో వచ్చే నెలకు సంబంధించిన రేషన్ ను సైతం ఈ నెలాఖరు నుంచే ప్రారంభం చేసే విధంగా కసరత్తు జరుగుతోంది. ఈ అయిదు రోజుల పాటు డీలర్లు తమ పరిధిలోని వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులను అందజేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే మిగిలిన వారికి రేషన్ షాపుల వద్ద సరుకుల పంపిణీ ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డు దారులకు సరుకుల పంపిణీ చేస్తున్నారు. ఇక నుంచి ఇదే విధంగా ప్రతీ నెలా 26వ తేదీ నుంచి 30వ తేదీ లోగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు అందజేయనున్నారు. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు, కొండలపైన నివసిస్తూ రేషన్ షాపులకు దూరంగా ఉన్న వారికి సైతం ఇంటి వద్దకే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అదే విధంగా.. ప్రతీ రేషన్ షాపు వద్ద ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన పోస్టర్‌ను ఈ నెల నుంచి ఏర్పాటు చేయనున్నారు.

## సీఎంను సత్కరించిన రాయపాటి శ్రీనివాస్

**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ శుక్రవారం సత్కరించారు. చౌడవరం ఆర్.వి.ఆర్ %డ% జె.సి.ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఏ.పి పోలీస్ శాఖ "జాతీయ స్థాయి ఏ.ఐ హ్యాకథాన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. కళాశాల అధ్యక్షులుగా డా.రాయపాటి శ్రీనివాస్ సీఎం ను జ్ఞాపికతో అభినందించారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

